నేటి నుంచి పదో తరగతి పరీక్షలు

కమాన్‌చౌరస్తా, మార్చి 20 : జిల్లా వ్యాప్తంగా నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగనుండగా, వీటి కోసం జిల్లా వ్యాప్తంగా 73 పరీక్ష కేంద్రాలు కేటాయించగా, 12,516 మంది విద్యార్థులు పరీక్షలు పరీక్షకు హాజరు కానున్నారు. ఇందు కోసం అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలు: సీపీ గౌష్ ఆలం

కరీంనగర్, మార్చి 20 (నమస్తే తెలంగాణ) : కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో ఎస్ఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ యాక్ట్-2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో ఉంటుందని సీపీ గౌష్ ఆలం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు గురువారం వెలువడ్డాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం పరీక్షలు జరిగే కేంద్రాలకు 500 మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా ఉండరాదని, ఎలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, డీజేలులతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయాల్లో పరిసరాల్లోని జిరాక్స్, ఇంటర్‌నెట్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయాల్లో ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నామని సీపీ స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు సీపీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నామని, నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఏసీపీ కార్యాలయం తనిఖీ

కరీంనగర్, మార్చి 20 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని రూరల్ డివిజన్ ఏసీపీ కార్యాలయాన్ని బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సందర్శించారు. కార్యాలయంలో పెండింగ్ కేసులపై సమీక్ష చేసి, కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని, అర్బన్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రూరల్ ఏసీపీ శుభం ప్రకాశ్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీరు రాకుండా చేస్తే సహించం

- చివరి తడి పూర్తి స్థాయిలో అందించని పక్షంలో కాలువ గేట్లు ఎత్తేందుకు వెనుకాడం
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ రూరల్, మార్చి 20: కరీంనగర్ నియోజకవర్గంలో సాగు నీరందక పంటలు ఎండిపోతున్నాయని కరీంనగర్ శాసన సభ్యుడు గంగుల కమలాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నియోజక వర్గాల వారీగా రైతులను విభజించి సాగు నీరు రాకుండా చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. గురువారం కరీంనగర్ మండలం గోపాల్‌పూర్ వార్డులో సీఆర్ఆర్ నిధులు రూ.కోటిన్నరతో గోపాల్‌పూర్ నుంచి మల్లికార్జున దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రజాప్రతినిధులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన కోటిన్నర నిధులతోనే అభివృద్ధి పనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి ఇప్పటికీ నియోజకవర్గానికి ఒక రూపాయి కూడా మంజూరు కాకపోవడం శోచనీయమన్నారు. అన్ని ప్రాంతాల రైతులను రాష్ట్ర ప్రభుత్వం సమానంగా చూడాలన్నారు. చివరి తడి పూర్తి స్థాయిలో అందించని పక్షంలో రైతులతో కలిసి కాలువ గేట్లు ఎత్తేందుకు వెనుకాడేది లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ వైస్ ఎంపీపీ వెల్పుల నారాయణ, ఊరడి మల్లారెడ్డి, మాజీ ఉపసర్పంచులు సుంకిశాల సంపత్‌రావు, ఆరె శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్ తోట తిరుపతి, గోనె నర్సయ్య, ముస్కు మల్లారెడ్డి, మేడిద రాజిరెడ్డి, ఎర్రం రమేశ్, తిరుపతి, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

గోపాల్‌పూర్‌లో రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే గంగుల

కార్పొరేషన్, మార్చి 20: కరీంనగర్‌లోని 21వ డివిజన్‌లో రూ. 8 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పనులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్ జంగిలి సాగర్, రాజేందర్‌రావు, స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

కొత్తపల్లి, మార్చి 20 : మండలంలోని ఖాజీపూర్ గ్రామం నుంచి ఐలవానిపల్లెకు సుమారు రూ 4.50 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ గురువారం భూమిపూజ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సీపీఆర్ నిధులు సుమారు 4.50 కోట్లతో చేపట్టనున్న పనులను సుడా చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలతా మహేశ్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కాసారపు శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు, ఖాజీపూర్ మాజీ సర్పంచులు, శేఖర్‌రావు, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమావేశ ఏర్పాట్ల పరిశీలన

కార్పొరేషన్, మార్చి 20: కరీంనగర్‌లో ఈనెల 23న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటన నేపథ్యంలో సమావేశం నిర్వహించే కేఎస్ఎల్ ఫంక్షన్ హాల్‌ను గురువారం రాత్రి జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్‌తో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పరిశీలించారు. ఈ సమావేశానికి వచ్చే ముఖ్య నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్ర రాజు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, మాజీ కార్పొరేటర్లు జంగిలి సాగర్, ఐలేందర్‌యాదవ్, మహేశ్, నాయకులు గందె మహేశ్, తుల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

సమావేశం విజయవంతం చేయాలి

చొప్పదండి, మార్చి 20: ఈనెల 23న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కరీంనగర్‌లోని కొండ సత్యలక్ష్మి గార్డెన్‌లో నిర్వహించే బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని సాయి రెస్టారెంట్‌లో చొప్పదండి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 23న జరిగే బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మండలంలోని ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో విండో చైర్మన్ మినుపాల తిరుపతిరావు, పార్టీ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు లోక రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, మాజీ జడ్పీటీసీలు ఇప్పనపల్లి సాంబయ్య, మాచర్ల సౌజన్య- వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, చీకట్ల రాజశేఖర్, మాజీ సర్పంచులు వెల్మ నాగిరెడ్డి, మామిడి లత-రాజేశం, యువజన సంఘాల సమితి అధ్యక్షులు బంధారపు అజయ్ కుమార్, నలుమాచు రామకృష్ణ, గన్ను శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల లక్ష్మణ్, మాడూరి శ్రీనివాస్, గొల్లపెల్లి శ్రావణ్ కుమార్, వడ్లకొండ శ్రీనివాస్, బిసవేణి రాజశేఖర్, సీపెల్లి గంగయ్య, వడ్లూరి భూమయ్య, ఎండీ జహీర్, కొత్తూరి నరేశ్, నరేశ్ రావణ్ నాయకులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

గంగాధర, మార్చి 20: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ నెల 23న కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా మండలంలోని బూరుగుపల్లిలో శుక్రవారం బీఆర్ఎస్ కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు గురువారం ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జాగృతి పోరాటంతోనే బీసీ రిజర్వేషన్ల బిల్లు

చొప్పదండి, మార్చి 20: తెలంగాణ జాగృతి చేసిన పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్య ఉపాధి, రాజకీయ రిజర్వేషన్లు పెంచే లక్ష్యంతో రెండు వేర్వేరు బిల్లులను ప్రవేశ పెట్టిందని తెలంగాణ జాగృతి నాయకుడు మ్యాకల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ రిజర్వేషన్లను ఓకే బిల్లులో కలిపితే అన్యాయం జరుగుతుందని, వేర్వేరు బిల్లులు ప్రవేశ పెట్టాలని జాగృతి వ్యవస్థాపకురాలు ఎమ్మెల్సీ కవిత పోరాటం ద్వారానే వేర్వేరుగా బిల్లులు ప్రవేశ పెట్టారని పేర్కొన్నారు. బిల్లులు ప్రవేశ పెట్టడమే కాకుండా రిజర్వేషన్లు పూర్తి స్థాయిలో అమలు అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

ముగిసిన ఇంటర్ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, మార్చి 20: జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఇందులో భాగంగా, కెమిస్ట్రీ, కామర్స్ పరీక్షలకు 15,554 మంది విద్యార్థులకు గానూ 15,132 మంది హాజరయ్యారు. హుజూరాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షకు హాజరైన విద్యార్థి మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పట్టుబడగా, అధికారులు కేసు నమోదు చేసినట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అధికారులు జిల్లా వ్యాప్తంగా ఉన్న 29 పరీక్ష కేంద్రాల్లో తనిఖీలు చేసినట్లు ఆయన వివరించారు.

నేడు ఆర్గానిక్ బల్క్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎక్స్‌పో

కార్పొరేషన్, మార్చి 20: కేంద్రం చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఆర్గానిక్ బల్క్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఎక్స్ పో కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనిలో భాగంగా చెత్త రీసైక్లింగ్, వేస్ట్ మేనేజ్‌మెంట్, కంపోస్టింగ్, బయో మేథానేషన్ వంటి వాటిని ప్రదర్శించనున్నారు. దీనికి సంబంధించి తగు చర్యలు చేపట్టాలని అధికారులకు కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు.

27 నుంచి బీ ఫార్మసీ పరీక్షలు

కమాన్‌చౌరస్తా, మార్చి 20 : శాతవాహన యూనివర్సిటీ పరిధిలో బీ ఫార్మసీ పరీక్షలు మార్చి 27వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డాక్టర్ సురేశ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో కోసం యానివర్సిటీ ఫార్మసీ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని కేటాయించినట్లు ఆయన వివరించారు.

కరెంట్ వైర్ల దొంగల హల్‌చల్

మానకొండూర్ రూరల్, మార్చి 20: మానకొండూర్ మండల కేంద్రంతో పాటు ముంజంపల్లి, రాఘవాపూర్, అన్నారం, ఈదుల గట్టెపల్లి గ్రామాల్లో గురువారం దాదాపు 15 మంది రైతులకు సంబంధించిన కరెంట్ బావుల వద్ద ఉన్న సర్వీస్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు కట్ చేసి ఎత్తుకెళ్లారు. ఈ మేరకు మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. మోటర్ల సర్వీస్ వైర్లు ఎత్తు కెళ్లడంతో చేతికొచ్చిన పంటలను కాపాడుకునేది ఎలా అని రైతులు ఆందోళన చెందుతున్నారు. చోరీల నియంత్రణకు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టాలని అన్నదాతలు కోరుతున్నారు.

నేడు స్మార్ట్‌సిటీ డైరెక్టర్స్ బోర్డు మీటింగ్

కార్పొరేషన్, మార్చి 20: కరీంనగర్ స్మార్ట్‌సిటీ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్స్ బోర్డు మీటింగ్ శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్‌సిటీ పథకం ఈ నెల 31తో ముగియనుంది. దీంతో స్మార్ట్‌సిటీలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు, ఇంకా కొనసాగుతున్న పనులు, చేపట్టాల్సినా పనులు తీరుపై బోర్డు మీటింగ్‌లో చర్చించే అవకాశం ఉందని అధికారవర్గాలు తెలిపాయి.

ఉత్సాహంగా కిట్స్‌జెన్- 25

క్రీడా సాంస్కృతిక ఉత్సవంలో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

హుజూరాబాద్ రూరల్, మార్చి 20: మండలంలోని సింగాపూర్ కిట్స్ కళాశాలలో గురువారం కిట్స్‌జెన్- 25 క్రీడా సాంస్కృతిక ఉత్సవం ఉత్సాహంగా సాగింది. ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడారు. దేశ అభ్యున్నతి, పారిశ్రామిక ప్రగతిలో ఇంజినీరింగ్ విద్యార్థులు భాగస్వాములు కావాలని సూచించారు. కళాశాలను సేవా దృక్పథంతో నడుపుతున్నందున యాజమాన్యాన్ని కలెక్టర్ అభినందించారు. కళాశాల చైర్మన్ రాజ్యసభ మాజీ సభ్యుడు కెప్టెన్ వీ లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ, క్రీడా సాహిత్య సాంస్కృతిక పోటీల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో న్యాయకత్వ లక్షణాలు పెంపొందుతాయన్నారు. కళాశాల సెక్రెటరీ, మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఇంజినీరింగ్ విద్య అందించే ఉద్దేశంతో కళాశాల ప్రారంభించామన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ కే శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఈశ్వరయ్య, కళాశాల ట్రెజరర్ వి. ఇంద్రనీల్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. సమిత, మాజీ ఎంపీపీ సరోజన, డాక్టర్ శంషిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం కిట్స్‌జెన్ టీ షర్టులను ఆవిష్కరించారు. పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, నగదు బహుమతులను అందజేశారు. కలెక్టర్ పమేలా సత్పతిని శాలువాలతో సత్కరించారు.

బడ్జెట్‌లో యువతను విస్మరించిన ప్రభుత్వం

తెలంగాణచౌక్, మార్చి20: బడ్జెట్‌లో యువతను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి ఆరోపించారు. రాష్ట్ర బడ్జెట్‌ను నిరసిస్తూ తెలంగాణచౌక్‌లో నిరసన ప్రదర్శన చేపట్టారు. పెరుగుతున్న నిరుద్యోగ యువతను దృష్టి పెట్టుకొని బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌నాయక్, భూమేశ్, తిరుపతి పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరించిన ప్రభుత్వం

కమాన్‌చౌరస్తా, మార్చి 20 : బడ్జెట్‌లో విద్యారంగాన్ని ప్రభుత్వం విస్మరించిందని ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమాన్‌చౌరస్తా వద్ద ప్లకార్డ్‌లతో నిరసన తెలిపారు. వెంటనే బడ్జెట్ సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామరాపు వెంకటేశ్, జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్, జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, జిల్లా నాయకులు మచ్చ అభిలాష్, దాసరి అఖిల్, అక్షయ్ కుమార్, శివ, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

థాయ్‌లాండ్‌లో రోడ్డు ప్రమాదం: చెల్పూర్‌వాసి మృతి

హుజూరాబాద్ రూరల్, మార్చి20: థాయ్‌లాండ్ టూర్‌కు వెళ్లిన చెల్పూర్ వాసి అక్కడ రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. చెల్పూర్ గ్రామానికి చెందిన పుల్లూ సృజన్(45) జిమ్ముకుంటలో పేయింటింగ్ షాపు నడుపుతుండేవాడు. ఏషీయన్ పేయింట్ కంపెనీ ప్రతినిధులు 45 రోజులు క్రితం సృజన్‌ను థాయ్‌లాండ్ టూర్‌కు తీసుకువెళ్లారు. అక్కడ సృజన్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఈ నెల18న మృతి చెందాడు. మృతదేహాన్ని శుక్రవారం స్వగ్రామం తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. సృజన్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వరల్డ్ హెడ్ ఇంజూరీ డే బైక్ ర్యాలీ విజయవంతం



వాహనదారులకు హెల్మెట్లు అందజేస్తున్న డాక్టర్ బంగారు రజినీ ప్రియదర్శిని

విద్యానగర్, మార్చి 20 : వరల్డ్ హెడ్ ఇంజూరీ డే (తల గాయాలు)ను పురస్కరించుకొని రెనే హాస్పిటల్, కరీంనగర్ పోలీసు డిపార్ట్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్‌లో గురువారం నిర్వహించిన బైక్ ర్యాలీనీ విజయవంతమైంది. ఈ ర్యాలీని కరీంనగర్ సీపీ గౌష్ ఆలం, ఏసీపీ వెంకటస్వామి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ మంచిర్యాల చౌరస్తా నుంచి గాంధీ రోడ్డు, రాజీవ్ చౌక్, టవర్‌సర్కిల్, బస్ స్టాండ్ మీదుగా గీతాభవన్, తెలంగాణ చౌక్‌కు చేరుకుంది. అనంతరం సీపీ చేతుల మీదుగా సుమారు 200 మంది మున్సిపల్ కార్మికులు, అంబులెన్స్ డ్రైవర్లు, పోలీస్ సిబ్బందికి ఉచితంగా హెల్మెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. రెనే హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల వల్ల తలకు తగులుతున్న బలమైన గాయాలతో దేశంలో ప్రతి సంవత్సరం వేల మందిప్రాణాలు కోల్పోవడం, శాశ్వత అంగ వైకల్యంతో జీవించాల్సి వస్తున్నదని, దీనిపై అవగాహన కల్పించేందుకే బైక్ ర్యాలీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెనే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ ఇన్‌స్ట్రుటిలి స్పెషలిస్ట్ డా.బంగారి రజినీ ప్రియదర్శిని, వన్ టౌన్ సీఐ కోటేశ్, టూ టౌన్ సీఐ సృజన్ రెడ్డి, త్రీ టౌన్ సీఐ జాన్‌రెడ్డి, రెనే హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రాచారి, గుండె వైద్య నిపుణులు డా.దినకర్, సీనియర్ ఫీజిషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, డీన్ డా.మునీష్, డా.కృష్ణారెడ్డి, డా. లతీశ్ రెడ్డి, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, ఇండియన్ యూత్ సెక్యూర్డ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి ఘన్ శ్యామ్, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సెక్రెటరీ జనార్ధన్‌రెడ్డి , తుమ్మల రమేశ్‌రెడ్డి, చార్టెడ్ అకౌంటెంట్ నిరంజనాచారి, డా.బుర్ర మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

కాకతీయ కెనాల్లో యువకుడు గల్లంతు

తిమ్మాపూర్, మార్చి 20: సరదాగా ఈత కోసం వెళ్లిన విద్యార్థి ప్రమాదవశాత్తు కెనాల్‌లో గల్లంతయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా జన్నారానికి చెందిన వాసాల అరవింద్ (22) కరీంనగర్‌లోని ఎస్సారార్ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. బుధవారం సాయంత్రం తన స్నేహితులతో కలిసి అలుగునూర్‌లోని కాకతీయ కెనాల్‌లో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లాడు. ఈత కొడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాకతీయ కెనాల్‌లో అరవింద్ గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న ఎల్ఎండీ పోలీసులు అక్కడికి చేరుకొని ఆచూకీ కనుగొనే ప్రయత్నం చేస్తున్నారు. అరవింద్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండీ పోలీసులు తెలిపారు.

యువత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాధ్యం

కమాన్‌చౌరస్తా, మార్చి 20 : యువత భాగస్వామ్యంతోనే వికసిత్ భారత్ సాధ్యమని, ప్రతి ఒక్కరూ నవ భారత్ కోసం కృషి చేయాలని కరీంనగర్ జిల్లా నేషనల్ యూత్ కోఆర్డినేటర్ వెంకట రాంబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలు కరీంనగర్, భూపాలపల్లి జిల్లాల నోడల్ కళాశాల ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో గురువారం ప్రారంభమయ్యాయి. ఈ ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వెంకట రాంబాబు మాట్లాడారు. ఈ వేదిక ద్వారా 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' అనే అంశాన్ని ఇక్కడ విశ్లేషణాత్మకంగా వివరించి రాష్ట్ర స్థాయికి, అక్కడి నుంచి జాతీయ స్థాయికి ఎంపికై పార్లమెంటులో ప్రధాని ముందు తమ గళం వినిపించాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జ్యూరీ మెంబర్ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ కే మురళి, శాతవాహన యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మనోహర్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా రైతులకు రాయితీపై పనిముట్లు

శంకరపట్నం/హుజూరాబాద్ రూరల్/టౌన్, మార్చి 20: సబ్‌మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ (ఎస్ఎంఏఎం) పథకం కింద ప్రభుత్వం మహిళా రైతులకు రాయితీపై పనిముట్లను అందజేస్తున్నట్లు హుజూరాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత, ఎంఏవో వెంకటేశ్ గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఎస్ఎంఏఎం పథకం కింద 50 శాతం రాయితీపై మహిళా రైతులకు స్ప్రేయర్లు, రోటోవేటర్లు, ఇతర పనిముట్లను అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల మహిళా రైతులు దరఖాస్తు ఫారంతో పాటు పట్టాదార్ పాస్‌బుక్, ఆధార్, పాస్ పోర్ట్ సైజు ఫొటో, తదితర సంబంధిత పత్రాలతో క్లస్టర్ ఏఈవోలను లేదా మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

బదులు కార్మికులకు నోటీసులు జారీ

కార్పొరేషన్, మార్చి 20: కరీంనగర్ నగరపాలక సంస్థలోని పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న బదులు కార్మికులకు గురువారం నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు నోటీసులు జారీ చేశారు. వివిధ కారణాలతో తమకు బదులుగా తమ కుటుంబంలోని వారిని విధులకు పంపిస్తున్న వారికి ఈ నోటీసులు జారీ చేశారు. శనివారంలోగా కార్మికుల గుర్తింపుకార్డులతో పాటు వారి స్థానంలో పని చేసే కుటుంబ సభ్యుల గుర్తింపు కార్డులను తీసుకొని కార్యాలయంలో హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే నోటీసులు ఇచ్చిన ఒక్క రోజు అనంతరమే హాజరు కావాలని, ఆలస్యం అయితే మళ్లీ అవకాశం ఇవ్వమంటూ నోటీసుల్లో పేర్కొనడంపై విమర్శలు వస్తున్నాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, మార్చి 20: నగరంలోని 11కేవీ ఉజ్వల పార్కు ఫీడర్‌లో ఏబీ స్విచ్ పనులు చేపడుతున్నందున శుక్రవారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-2 ఏడీఈ ఎం లావణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 3.30నుంచి సాయంత్రం 4.30గంటల వరకు కోతిరాంపూర్ మెయిన్ రోడ్డు, కోతి రాంపూర్, బైపాస్ రోడ్డు, హనుమాన్ నగర్, గణేశ్ నగర్, పాలిటెక్నిక్ కాలేజ్ ఏరియా, డీమార్ట్, ఐటీ హబ్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే నగరంలోని 11కేవీ కోర్టు ఫీడర్‌లో మరమ్మతులు చేపడుతున్నందున శుక్రవారం మధ్యాహ్నం 2నుంచి 3గంటల వరకు క్రోమా, వివేకానంద స్కూల్ ఏరియాల